ధాన్యంపై ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి

విశాలాంధ్ర-కొవ్వూరు: అకాల వర్షం వల్ల కొవ్వూరు లో తడిచిన ధాన్యపు రాశులను జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని అవకాశం ఉన్నచోట పనులు గాని ఐదు శాతం ఉప్పు ద్రావణం అనగా ఒక లీటర్ నీటికి 50 గ్రాములు ఉప్పు తడిచిన రాశుల పై పిచికారి చేయడం వల్ల మొలక రాకుండా అలాగే రంగు మారకుండా కొంతవరకు అదుపు చేయవచ్చని సూచించారు. రైతు సోదరులు గోనె సంచులు వెంటనే రైతు భరోసా కేంద్రం ద్వారా అందుబాటులో ఉంచాలని కోరారు. కొవ్వూరు ఏడిఏ పి. చంద్రశేఖర్, ఏవో ఏ. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ మాతకు రేపు పండ్ల రసాలతో అభిషేకం

విశాలాంధ్ర-అమలాపురం: అమలాపురం మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రతిష్ట గావించిన రోజు సందర్భముగా ఈనెల 25వ తేదీన అమ్మవారికి వివిధ పండుగ రసములతో అభిషేకము, ప్రత్యేక పూజలు జరుగునని అదే విధంగా 30వ తేదీన అమ్మవారి జన్మ దినోత్సవం సందర్భంగా ఉదయం 7 గంటలకు పల్లకిలో అమ్మవారి గ్రామోత్సవం, సామూహిక కుంకుమ పూజలు, లక్షమల్లెల పూజా మహోత్సవం, లలితా పారాయణ, పుట్టినరోజు వేడుకలు, పేరంటము తదితర కార్యక్రమాలు కరపత్రమును శనివారం ఉదయం అమ్మవారి చెంత ఉంచి పంపిణీకి సిద్ధం చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ నందిపాటి శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు యెండూరి వేంకట్రామయ్య, కో చైర్మన్ పచ్చిగోళ్ళ సోమరాజు, అదనపు కార్యదర్శి అప్పన్న వీరన్న, అదనపు కోశాధికారి సింగంశెట్టి కుమార్, పున్నమి అభిషేక కమిటీ చైర్మన్ కాళ్ళకూరి శ్రీను, కో చైర్మన్ నంబూరి నానాజీ, సంఘ కార్యవర్గ సభ్యుడు వరదా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

1.2 కేవీ జనరేటర్ వితరణ

విశాలాంధ్ర-ఆత్రేయపురం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి ఆలయానికి భక్తులు జనరేటర్‌ను బహుకరించినట్లు కార్యనిర్వహణాధికారి బి కృష్ణ చైతన్య తెలిపారు. గుంటూరు వాస్తవ్యులు, ర్యాలి శ్రీ ఉమా కమండలేశ్వర స్వామీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ దాత, ధ్వజ స్థంభం విరాళం దాత కీ.శే. దేచిరాజు వెంకట్రావు వారి కుమారుడు దేచిరాజు సత్య నారాయణమూర్తి (సత్యం బాబు) వారు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానంనకు రూ.40,000 విలువ గల 1.2 కెవి జెనరేటర్ బహూకరించారు. వీరికి శ్రీ స్వామి వారి దర్శనం, ఆశీర్వచనం అనంతరం స్వామి శేష వస్త్రంతో సత్కరించినట్లు తెలిపారు.

చెట్టును ఢీకొట్టిన లారీ... రోడ్డుపై పడిన కంటైనర్

విశాలాంధ్ర-రావులపాలెం: అమలాపురం రోడ్డులో ఆదివారం కంటైనర్ లారీ చెట్టును ఢీకొట్టిన ఘటనలో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. కొత్తపేట వైపు నుంచి రావులపాలెం వైపు వస్తున్న కంటైనర్ లారీ రావులపాలెం మండలం పెంకలపాటి గురువు సమీపానికి వచ్చేసరికి రోడ్డుపైకి ఉన్న చెట్టు కొమ్మను ఢీకొట్టింది. దీంతో కంటైనర్ లారీ నుంచి విడిపోయి రోడ్డుపై పడింది. ఎదురుగా వస్తున్న క్వారీ లారీని తప్పించబోయి కంటైనర్ లారీ రోడ్డు పక్కకు వెళ్ళి చెట్టును ఢీకొట్టినట్టు స్థానికులు తెలిపారు. చెట్టు కొమ్మలు హైటెన్షన్ విద్యుత్ తీగలపై పడడంతో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేసారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కంటైనర్ రోడ్డుపై పడడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

విశాలాంధ్ర-కరప: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని గ్రంథాలయ ఉపాధ్యాయులు పివి రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వేలంగి గ్రామంలో ఉన్న శాఖ గ్రంథాలయం నందు చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని హై స్కూల్ విద్యార్థులతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భవిష్యత్ తరాలకు యువతను విజ్ఞానం వైపు నడిపించాలని అప్పుడే భావితరాలకు భవిష్యత్తు నిర్మాతలుగా అభివృద్ధి చెందుతారన్నారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను ఉపయోగించుకుని జ్ఞాన సంపాదించేయాలన్నారు.

బీసీలందరూ కలిసికట్టుగా ఉండాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రత్తిపాడు నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. గత కొంతకాలంగా ప్రత్తిపాడులో పట్టు సాధించాలని ప్రయత్నిస్తున్న బీసీ నేతలు అందరూ పార్టీలకతీతంగా ఆదివారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వాకపల్లిలో సమావేశం అయ్యారు. అన్ని ప్రధాన పార్టీలు బీసీలకే సీట్లను కేటాయించాలని ఆయా పార్టీ అధిష్టానాలను డిమాండ్ చేశారు. పైలా బోస్, కుండల సాయి, ఏపూరి శ్రీను, కోళ్ల రవి, రేఖా బుల్లిరాజు, ముచ్చీ అప్పలరాజు, మదినే నూకరాజు, ఓమ్మి గంగరాజు, నమ్మి తాతారావు, గింజల శ్రీనివాస్, దేవర రమణ, అవ్వ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

చదవటం మాకిష్టం కార్యక్రమం

విశాలాంధ్ర-కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని వివేకానంద్ పార్కులో గల కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో 23 ఆదివారం పాఠశాల విద్యార్థులతో చదవటం మాకిష్టం కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా గ్రంథాలయమునకు నూతనముగా సరఫరా కాబడిన పుస్తకములను ప్రదర్శించారు.

దివ్యాంగుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలి

విశాలాంధ్ర-మండపేట: దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాన్ని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు దూలి జయరాజు హితవు పలికారు. పట్టణంలో ఆదివారం నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ధర్మగుండం చెఱువు వెనకాల ఉన్న దివ్యాంగుల భవనంలో పట్టణ అధ్యక్షుడు నురుకుర్తి లోవరాజు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెస్పీ నాయకుడు ధూలి జయరాజు మాదిగ పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెస్పీ నాయకుడు గాలింకి నాగేశ్వరరావు, దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు షేక్ నబీ, అంబటి రాంబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

మహా సంప్రోక్షణ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనపర్తి: పొలమూరులో సర్వాంగ సుందరంగా, శోభాయమానంగా నిర్మింపబడిన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి వార్ల దివ్య ఆలయ జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ ఆహ్వాన పత్రికను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ఆవిష్కరించారు. మే 3 ఉదయం 7:18 గంటలకు యంత్ర స్థాపన, సహిత బింబస్థాపన పంచాహ్నిక దీక్షతో దైవజ్ఞులు సుముహూర్తం నిర్ణయించారని ఆలయ చైర్మన్ తమలంపూడి వీరయ్యమ్మ ఆదిరెడ్డి తెలిపారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జడ్పీటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, పార్టీ అనపర్తి టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి, ఆలయ అర్చకులు అంగర వేంకట వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోదీని సాగనంపాల్సిందే

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య

విశాలాంధ్ర-కాకినాడ: దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన దేశ వ్యాప్తంగా సీపీఐ-సీపీఎం ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా పెద్దాపురంలో సీపీఐ, సీపీఎం ప్రచారభేరి మెయిన్ రోడ్‌లో జరిగింది. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య మాట్లాడుతూ 'నన్ను నమ్మండి ఈ దేశానికి కాపలా దారుడిగా వుంటాను' అని ఎన్నికలకు ముందు ప్రగల్భాలు పలికిన మోదీ అధికారాన్ని హస్తగతం చేసుకొన్న తర్వాత పేదల రక్తాన్ని పీల్చి కార్పోరేట్ గద్దలకు దోహదపడే విధంగా చట్టాలను చేస్తున్న జిత్తుల మారి మోడీని గద్దెదింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నల్లధనాన్ని వైట్ మనీగా మార్చి, పేదల అకౌంట్లో డబ్బులు వేస్తామని, దేశంలో ఉగ్రవాదాన్ని అంతం చేస్తానని చెప్పి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే నోట్లు రద్దు చేసి దాదాపు వంద మందికి పైగా చావుకు కారకులుగా మిగిలారే తప్ప ఉగ్ర వాదాన్ని పెకిలించ గలిగారా అని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పు, నూనె ధరలను ఇష్టాను సారంగా పెంచి, సామాన్యుడి నడ్డి విరుస్తున్న మోదీ కేడీ ప్రభుత్వాన్ని ఇదే మంటల్లో వేసి తగులబెట్టే రోజులు దగ్గర్లోనే వున్నాయని ఇప్పటికైనా మేల్కొని మతోన్మాదంతో వ్యవరించకుండా లౌకిక భావజాలంతో దేశాభివృద్ధికై పాటు పడాలనిహితవు పలికారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతు రాష్ట్రానికి కేంద్రం ఇంత అన్యాయం చేస్తున్నా జగన్ ఒక్క మాట కూడా మాట్లాడలేని స్థితిలో ఉన్నారని, పథకాల పేరుతో ప్రజాధనాన్ని పంచి పెడుతూ, రాష్ట్రాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా ఓటు బ్యాంకు విధానాలను అవలంబిస్తూ అప్పుల పాలు చేస్తున్నారన్నారు. కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సిపిఎం నాయకులూ క్రాంతి, సత్తిబాబు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీస్ నారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెదిరెడ్ల సత్యనారాయణ, మడకల రమణ, అర్జున రావు, సూరిబాబు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మేడే ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కాకినాడ: కాకినాడ, కరప మండలం, నడకుదురులో ఆదివారం ఉదయం శ్రీ రామలింగేశ్వర భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం ముమ్మిడి అచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక దినోత్సవ మేడే సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాలలో జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు బిల్డింగ్ నిర్మాణాల్లో ఎక్కువ ప్రమాదాల జరుగుతున్నాయని, కార్మికులకు కాలు విరిగిన, చెయ్యి విరిగిన, యాక్సిడెంట్ అయిన, బిల్డింగ్ పై నుండి కిందపడి ప్రమాదవశాత్తు చనిపోయిన, సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే ఆర్థిక సహాయము అందడం లేదని, సంక్షేమ బోర్డు పథకాలు మంజూరు లేకపోవడం వల్ల చనిపోయిన కుటుంబాలకు ఆదరణ కరువు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలని లేకుంటే 2024లో భవన నిర్మాణ కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి అర్జున్‌రావు, వెలుగుబంటి శ్రీనివాస్, అబ్బిరెడ్డి శ్రీమన్నారాయణ, బందల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పాలనలో అనూహ్య సంస్కరణలు: ధర్మాన

విశాలాంధ్ర-గోపాలపురం: రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడ లేని విధంగా గత నాలుగేళ్లలో అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో రు.2 లక్షల 7 వేలకోట్ల రూపాయలు సంక్షేమ పథకాలకు అందించారని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఆదివారం గోపాలపురం లో రు.కోటి 51 లక్షల 80 వేల రూపాయలతో వ్యయంతో నూతనం గా నిర్మించిన తహసీల్దార్ కార్యక్రమం, రైతు భరోసా, గ్రామ సచివాలయంను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లా ఇంఛార్జి మంత్రి సమాచార పౌరసంబంధాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్ రామ్, జిల్లా కలక్టర్ డా. కే.మాధవీలత, శాసన సభ్యులు తలారి వెంకట్రావు, జక్కంపూడి రాజా తొ కలసి ప్రారంభించారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, జిల్లా కలక్టర్ డా. కే.మాధవీలత, శాసన సభ్యులు తలారి వెంకట్రావు , జక్కంపూడి రాజా, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: పేదల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండల కేంద్రమైన దేవరపల్లిలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇళ్ల పట్టాల కార్యక్రమం ఆదివారం జరిగింది. గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి జనార్దన్ రావు, నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు గన్నమణి వెంకటేశ్వరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ తేజ్ భారత్, కొవ్వూరు ఆర్డిఓ మల్లిబాబు, దేవరపల్లి తాసిల్దార్ ఎం రామకృష్ణ, ఎంపీడీవో కే ఉమామ మహేశ్వర్ శర్మ, జడ్పిటిసి పొట్టి స్వర్ణలత, గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-గోపాలపురం: ఆదివారం తెల్లవారు జామున కురిసిన అకాల వర్షానికి రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టుకున్న నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండలములోని వెంకటాయపాలెం గ్రామంలో రైతులు వీరమళ అన్నవరం, దానం రమేష్, కాసాని సత్యనారాయణ, మేక రామారావు పక్వానికి వచ్చిన తమ వరి పంటను కోసి ధాన్యాన్ని ఆరుబయట తారు రోడ్డుపై ఆరబెట్టుకోనగా ఆదివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి సుమారు 300 బస్తాలకు పైగా ధాన్యం పంట కాలవలోనికి కొట్టుకొని పోయింది. విషయం తెలుసుకున్న మద్దిపాటి వెంకటరాజు హుటాహుటిన వెంకటాయపాలెం వెళ్లి ధాన్యం నష్టపోయిన రైతులను పరామర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలన చేశారు. టీడీపీ నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నూతంగి దొరబాబు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అమలాపురం లయన్స్‌కి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మెడల్

విశాలాంధ్ర-అమలాపురం: ఏప్రియల్ 22 మరియు 23వ తేదీన రాజమండ్రి మోరంపూడి శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జరిగిన 5వ లయన్స్ డిస్ట్రిక్ట్ 316 కన్వెన్షన్‌లో 2022-2023వ సంవత్సరంలో అమలాపురం లయన్స్ క్లబ్ ద్వారా చేసిన సర్వీసులకు గుర్తింపుగా లయన్స్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంసా పత్రమును అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ జంపన సుమన్ వర్మ ఎంజెఎఫ్ మరియు లయన్ డాక్టర్ గోకరకొండ నాగేంద్రరావు ఎంజెఎఫ్‌కి పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ట్రస్టీ, బోర్డ్ అప్పాయింటీ, 3వ ఇంటర్నేషనల్ ఎండర్సీ అయిన లయన్ వి విజయ్ కుమార్ రాజు మరియు జిల్లా గవర్నర్ లయన్ మాటూరి మంగతాయారు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్టిపుల్ లీడర్స్, ఇతర జిల్లా గవర్నర్లు, 316 జిల్లా పూర్వపు గవర్నర్లు, మరియు ఇతర లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు అభినందనలు తెలియజేశారు.

చాగల్లులో పిడుగులతో కూడిన వర్షం

విశాలాంధ్ర-చాగల్లు: తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలంలో ఆదివారం తెల్లవారుజామున పిడుగులతో కూడిన వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మండలంలోని చిక్కాల మరియు చిక్కాల పాలెం లో చెట్లపై పిడుగులు పడ్డాయి. ఇంకా ఇలా ఆరు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజల అవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. చెట్ల కింద, శిథిలాల కింద ఉండొద్దని పిడుగులు పడే అవకాశం ఉందని సూచించారు. మండలంలో ఆదివారం మధ్యాహ్నం నాటికి 27.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని మండల తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి తెలిపారు.

ఘనంగా వివేకానంద వార్షికోత్సవం

విశాలాంధ్ర-రాజోలు: మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకానంద ఇంగ్లీష్ మీడీయం స్కూల్ మరియు లక్కవరం లీడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సంయుక్తంగా నిర్వహించన వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పందనా ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డా ఈదా శామ్యూల్ రెడ్డి, ప్రఖ్యాత సైకాలజిస్ట్ సంద్ర సుధీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ పివివి వర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శామ్యూల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు ప్రేమించాలి గాని అను క్షణం వారిని గమనిస్తూ ఉండాలని, పిల్లల్ని పిరికి వారిగా కాకుండా ఏ సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కొనే విధంగా పెంచాలన్నారు. స్పందనా ఫౌండేషన్ ఎందుకు స్థాపించారో వివరించారు. ప్రముఖ సైకలాజిస్ట్ సుధీర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు చేస్తున్న తప్పులను పిల్లలు ఎలా అనుకరిస్తూ ఉంటారో వివరించారు. నేడు సెల్ ఫోన్ పిల్లలపై చెడు ప్రభావం చూపుతుందని రాత్రులు పిల్లలు పడుకునే మంచం పై సెల్ ఫోన్ పెట్టుకుని పడుకుంటే మెదడు పనితీరు దెబ్బతింతుందని వివరించారు. సెల్ రేడియేషన్ వల్ల ఎదుగుదల సరిగ్గా ఉండదని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరాయపురం గ్రామ సర్పంచ్ సిహెచ్ హెలీనా, స్పందన ఫౌండేషన్ కోనసీమ జిల్లా అధ్యక్షులు నక్కా రమేష్ బాబు, కోశాధికారి ఎలిజబెత్ సుజనా, కమిటీ మెంబెర్ శ్రీదేవి, డైరెక్టర్స్ పి కిషోర్ కుమార్, మాడా చిరంజీవి, అంజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం... అపార నష్టం

విశాలాంధ్ర-ఆలమూరు: అకాల వర్షం రైతన్నలను నిలువెత్తున ముంచింది. ఈ రబీ సీజన్‌కి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల స్థాయిలో 9,583 ఎకరాల్లో రైతన్నలు వరిసాగు చేపట్టారు. అయితే ప్రస్తుతం వరి కోత, కుప్పనూర్పిడిలు, పనల దశలో ఉంది. మరో పది రోజుల వ్యవధిలో కోతలు పూర్తయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై భారీ వర్షమే కురిసింది. ధాన్యం రాశులు, పనలపై ఉన్న వరిని కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు, పరుగులు పెట్టారు. ఒకమోస్తరు నుంచి భారీ వర్షం కురవటంతో చేతికొచ్చే దశలో ఉన్న పంట వర్షానికి తడిచిపోయిందని రైతులు వాపోతున్నారు. వాతావరణ పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకుని రైతులు యంత్రాల ద్వారా కోత కోసినా ప్రయోజనం లేకపోయింది. ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు అధికశాతం రైతులు పొలాల్లోనే రాశులుగా పోసి ఉంచారు. ఊహించని విధంగా వర్షం కురవటంతో ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. ఈ మేరకు ఆదివారం సాయంత్రం కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం ముక్కంటి స్థానిక తాసిల్దార్ ఐపీ శెట్టి, ఏవో లక్ష్మీ లావణ్యలతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ పొలంలో ఉన్న రైతన్నల వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ అకాల వర్షం వల్ల జరిగిన నష్టం గురించి రైతన్నలు అధైర్య పడవద్దని నివేదిక సేకరించి ప్రభుత్వం దృష్టికి పంపిస్తామని, వర్షం వల్ల ధాన్యం తడిసిపోయింది ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధరలు తగ్గిస్తారేమో అనే అపోహాలు పడవద్దని, రాబోయే మూడు రోజుల్లో కూడా అధిక వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నాయని రైతులు తగు జాగ్రత్తలు వహిస్తూ వర్షాలు తగ్గేవరకు పంట కోతలు నిలిపివేయాలని, ఇప్పటివరకు సేకరించిన ధాన్యాన్ని పల్లపు ప్రాంతాల నుండి మెరక ప్రాంతాలకు తరలించి టార్పాలిన్లు కప్పాలని ఆయన సూచించారు. ఇన్నాళ్లు కష్టపడి పండించు కున్న ధాన్యాన్ని హఠాత్తుగా కురుస్తున్న వర్షం వల్ల ఎక్కడ దాచాలో తెలియక సతమతమవుతున్నామని పలువురు రైతులు తెలియజేశారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

తడిసిన ధాన్యం పరిశీలన

విశాలాంధ్ర-గోపాలపురం: అకాల వర్షం వల్ల మండలం లోని వెంకటాయపాలెంలో తడిచిన ధాన్యపు రాశులను జిల్లా వ్యవసాయ అధికారి మాధవ రావు పరిశీలించారు. ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరుచు కోవాలని అవకాశం ఉన్నచోట పనులు గాని ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయడం వల్ల మొలక రాకుండా అలాగే రంగు మారకుండా కొంతవరకు అదుపు చేయవచ్చని సూచించారు రైతు సోదరులు గోనె సంచులు వెంటనే రైతు భరోసా కేంద్రం ద్వారా అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఏడిఏ పి. చంద్రశేఖర్, ఏవో బి. రాజారావు, వీఏఏ ఝాన్సీ రాణి మరియు రైతులు పాల్గొన్నారు.

అభాగ్యులకు ఆసరా సీఎం సహాయనిధి

విశాలాంధ్ర-కొవ్వూరు: కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన కొల్లు శ్రీవాసవి ప్రవలిక, కొల్లు ఉమాశంకర్ అక్కాతమ్ముళ్లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 10 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర హోం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత ఆదివారంఅందజేశారు. కొవ్వూరులోని హోం మంత్రి వారి కార్యాలయంలో ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున రెండు చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు.

అకాల వర్షం.. రైతు కంట కన్నీరు

విశాలాంధ్ర-కొవ్వూరు: ఆదివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షం రైతుల కళ్ళల్లో కన్నీటిని నింపింది. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం కళ్ళముందు తడిసిపోవడంతో రైతులు కన్నీటి పర్యవంతమవుతున్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొని రైతులకు న్యాయం చేయాలని కొవ్వూరు నియోజకవర్గ తెదేపా దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఇదిలా ఉండగా కొవ్వూరు వాడపల్లి రాష్ట్ర రహదారిపై భారీ చెట్టు కూలడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా పంట మీద ఉన్న వరిచేలు నేలకొరిగాయి.

యువ న్యాయవాది చంటి రెడ్డి ఆదర్శం

విశాలాంధ్ర-అనపర్తి: పుట్టిన రోజు అనగానే హంగు, ఆర్భాటంతో అనవసరపు వృధా ఖర్చు చేస్తున్న నేటి రోజుల్లో యువ న్యాయవాది మల్లిడి చంటి రెడ్డి తన జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆదివారం రైజింగ్ హాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమంలో 25 కేజీల బియ్యం బ్యాగ్, కూరగాయలు, మామిడి పండ్లు అందజేశారు. ఆదిరెడ్డి, నల్లమిల్లి విను రెడ్డి, చావలి శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై రిబేటుకు వారమే గడువు

విశాలాంధ్ర-కాకినాడ: 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నును ఐదు శాతం రిబేటుతో చెల్లించేందుకు వారం రోజుల గడువు మాత్రమే ఉందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల చెప్పారు. ఏప్రిల్ 30వ తేదీ లోపు పన్ను చెల్లించే వారికి ఈ రాయితీని కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం పన్నును ఒకేసారి ఏక మొత్తంగా చెల్లించే వారికి మాత్రమే ఐదు శాతం రాయితీ వర్తిస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం తాటిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు (2000-2001)పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు పరిచయం చేసుకుని, ఆనాటి మరుపురాని మధుర సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని అత్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. 23 వసంతాలు అనంతరం కలుసుకున్న వీరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి తెలిసిన వారి మరికొందరు తెలిసే విధంగా నెంబర్లు యాడ్ చేసి రెండు నెలల వ్యవధిలోనే కలయికకు తేదీ నిర్ణయించుకొని సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.

వాతావరణ మార్పులకు అనుగుణంగా కోతలు

విశాలాంధ్ర-సీతానగరం: రైతులు వాతావరణ మార్పులు గమనించి కోతలకు దిగాలని మండల వ్యవసాయ అధికారి సూర్య రమేష్ అన్నారు. మండలంలో ఆదివారం నల్గొండ, వంగలపూడి, చినకొండేపూడి గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలను ఏఓ సూర్య రమేష్ పరిశీలించారు. వాతావరణ శాఖ రెండు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు గమనించి కోతలను వాయిదా వేయాలని, కోసిన ధాన్యం పై టార్పలిన్ బారకాలను కప్పాలని అన్నారు. అలాగే పట్టిన ధాన్యం మిలార్లకు తరలించదానికి రైతులకు ఇబ్బందులు లేకుండా వాహనాలను సిద్ధం చేశామని అన్నారు.

మంత్రి విశ్వరూప్‌ని కలిసిన చాంబర్ ప్రతినిధులు

విశాలాంధ్ర-అమలాపురం: ది అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్య వరప్రసాద్ ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం రాష్ట్ర రవాణా మంత్రి పినిపే విశ్వరూప్‌ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించవలసిందిగా విశ్వరూప్‌కి విన్నవించారు. మంత్రి విశ్వరూప్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తానన్నారు. మంత్రిని కలసిన వారిలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు అల్లాడ స్వామి నాయుడు, అధ్యక్షులు బోనం సత్య వరప్రసాద్, కొమ్మూరి వేంకటాచల ప్రసాద్ నల్లా పవన్, రేకపల్లి సూరిబాబు, గోకరకొండ హరిబాబు, మేడిచర్ల త్రిమూర్తులు ఉన్నారు.